# క్యాన్సర్‌ను తొలి దశలో గుర్తిస్తే నివారణ సాధ్యం

ఆదివారం 10 నవంబరు 2013 సాక్షి e-paper

**రేపల్లె, న్యూస్‌లైన్:** క్యాన్సర్‌ను తొలిదశలో తెలుసుకుంటే నివారణ సాధ్యమవుతుందని డాక్టర్ డి.రవిశంకర్ చెప్పారు. నందమూరి బసవతారకం ఇండో అమెరికా క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ అండ్ రీసెర్చి సెంటర్, మెడికల్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో న్యాట్‌కో ఫార్మా లిమిటెడ్ ఆర్థిక సహకారంతో శనివారం స్థానిక గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్నారు. ధూమపానం, గుట్కాలు వాడటం వల్ల క్యాన్సర్ సోకే అవకాశం ఉందన్నారు. శిబిరంలో 216 మందికి వైద్యపరీక్షలు నిర్వహించారు. 21 మంది మహిళలకు రొమ్ము క్యాన్సర్ వ్యాధి పరీక్షలు, 64 మందికి స్కానింగ్, 10 మందికి ఎక్సరే నిర్వహించి మందులు పంపిణీచేశారు. 14 మందికి ఆపరేషన్లు



**రోగులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రామలక్ష్మి**

అవసరమని నిర్ధారించారు. కార్యక్రమంలో ఎంసీపీ కార్యదర్శి వేజళ్ల ప్రకాశరావు, డాక్టర్లు వి.పూర్ణానంద్, రాజేంద్ర ప్రసాద్, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

**Total Patients: 216 (Male:74 Female:142)**

**Pap smear:52;USG:64; Mammogram:21; Xray 10**

**Suspected cases:14; Passes Issued:9**

# అప్రమత్తతతో క్యాన్సర్ దూరం

ఈనాడు E-PAPER



రేపల్లె: మాట్లాడుతున్న వైద్యురాలు శ్రావణి, అధునాతన పరికరాలతో పరీక్షలు నిర్వహిస్తున్న నిపుణులు

ఆదివారం 10 నవంబరు 2013

**రేపల్లె, న్యూస్‌టుడే:** అప్రమత్తతతో క్యాన్సర్‌ను జయించవచ్చని క్యాన్సర్ వైద్య నిపుణురాలు శ్రావణి పేర్కొన్నారు. స్థానిక గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో ఎంసీపీ ఆధ్వర్యంలో శనివారం ఉచిత క్యాన్సర్ నిర్ధరణ, సలహా శిబిరం నిర్వహించారు. గుళ్లపల్లి రాజగోపాలరావు, రాజ్యలక్ష్మి స్మారకార్థం వారి కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో నందమూరి బసవతారకం ఇండో- అమెరికన్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్, పరిశోధనా కేంద్రం(హైదరాబాద్) వైద్యులు శైలజ, రవిశంకర్, శివకాంత్, శివ, రామలక్ష్మి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బసవతారకం క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ కార్యకలాపాల గురించి ఆ సంస్థ సమన్వయకర్త పార్థసారథి వివరించారు. కార్యక్రమంలో ఎంసీపీ అధ్యక్షురాలు డాక్టర్ కృష్ణకుమారి, ఉపాధ్యక్షుడు డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు, శిబిరం నిర్వాహకులు డాక్టర్ ఎన్.బీ రాజేంద్రప్రసాద్, డాక్టర్ పూర్ణానంద్, కార్యదర్శి కె.రత్నాకరరావు, సభ్యులు పాల్గొన్నారు.